సభకు బస్సులు.. జనాలకు ఇక్కట్లు

- గంటలతరబడి బస్టాండులోనే ప్రయాణికులు

బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

మహబూబ్‌నగర్ అర్బన్, నవంబర్ 30 : ఆర్టీసీ బస్సులన్నీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభకు తరలించడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. విద్యార్థులతో సహా సామాన్య ప్రయాణికులు గంటల తరబడి బస్టాండ్‌కే పరిమితమయ్యారు. జిల్లా కేంద్రం అమిస్తాపూర్ సమీపంలో రాష్ట్ర ప్రభుత్వం మూడు రోజులపాటు రైతు విజయోత్సవ సంబురాలు నిర్వహించగా.. చివరిరోజు శనివారం సీఎం రేవంత్ రెడ్డి రైతు పండుగ సంబురాలకు వస్తున్న సందర్భంగా వివిధ గ్రామాల నుంచి కార్యకర్తలను తరలించేందుకు ప్రభుత్వం ఆర్టీసీ బస్సులను ఉపయోగించింది. నిత్యం రద్దీగా ఉండే పాలమూర్ బస్టాండ్ శనివారం బస్సులు లేకపోవడంతో గమ్య స్థానాలకు వెళ్లేందుకు ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. బస్టాండ్‌కే పరిమితమై ప్రయాణికులు ఇంటికి వెళ్లేందుకు ప్రైవేటు వాహనాలను సంప్రదించారు.

తెలంగాణ ప్రగతిశీల నాయకుల అరెస్టు

దేవరకద్ర : పోలీసు స్టేషన్ వద్ద అరెస్టు అయిన నాయకులు

దేవరకద్ర, నవంబర్ 30 : తెలంగాణ ప్రగతిశీల నాయకులు, గ్రామ పంచాయతీ కార్మికులను శనివారం దేవరకద్ర పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రగతిశీల జిల్లా కార్యదర్శి సాంబశివుడు మాట్లాడుతూ భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలో అమిస్తాపుర్‌లో నిర్వహిస్తున్న రైతు పండుగ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వస్తుండడంతో అక్కడికి వెళ్లి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, అదేవిధంగా 60 జీవోను అమలు చేయాలని తదితర అంశలపై ముఖ్యమంత్రికు వినతిపత్రం ఇచ్చేందుకు వెళ్తున్న వారిని అరెస్టు చేశారని, అరెస్టులకు భయపడమని గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరమైయే వరకు పోరటం చేస్తామన్నారు. కార్యక్రమంలో వెంకట రాములు, కిష్టన్న, బాలరాజు, రాజేందర్, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

అరెస్టులు చేస్తే ఉద్యమాలు ఆగవు

పోలీసు ఠాణాలో బీఆర్ఎస్ నాయకులు

రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో జడ్చర్ల ఠాణా పరిధిలోని బీఆర్ఎస్ నాయకులు, బీఆర్ఎస్‌వీ సోషల్ మీడియా నాయకులను పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా అరెస్టయిన నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అరెస్టులతో భయభ్రాంతులకు గురిచేస్తే ఉద్యమాలు ఆగిపోవని పేర్కొన్నారు.

జడ్చర్ల, నవంబర్ 30 : అధికారం ఉందని ప్రశ్నించిన వారినల్లా అరెస్టులు చేసినంతమాత్రనా ఉద్యమాలు ఆగవని జడ్చర్ల మండల బీఆర్ఎస్ నాయకులు అన్నారు. శనివారం జిల్లాలో ముఖ్యమంత్రి

మహాత్మ జ్యోతిభాపూలే వసతిగృహం పరిశీలన

భోజనం చేస్తున్న మున్సిపల్ కమిషనర్

మక్తల్, నవంబర్ 30 : రాష్ట్రవ్యాప్తంగా గురుకుల, ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కలెక్టర్ల ఆదేశాల మేరకు మక్తల్ మహాత్మ జ్యోతిభాపూలే బీసీ గురుకుల బాలుర పాఠశాలలోని కిచెన్ గదిని పరిశీలించినట్లు మక్తల్ మున్సిపల్ కమిషనర్ భోగేశ్వర పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు మక్తల్ పట్టణంలోని మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాల తనిఖీలో భాగంగా ఉదయం ఏడు గంటలకు విద్యార్థులకు తయారు చేసే వంట సామగ్రితోపాటు, కిచెన్ గదిని పరిశీలించారు. విద్యార్థులకు పోషకాలతో కూడిన భోజనాన్ని అందించాలని ఆదేశించారు. కిచెన్ గదిలో ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడం తోపాటు కూరగాయలు, వంట సామగ్రిని శుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. ఉదయం విద్యార్థులతో కలిసి జీరా రైస్ సాంబార్ భోజనం చేసినట్లు పేర్కొన్నారు.

నవాబ్ పేట మార్కెట్‌లో ఆర్ఎన్ఆర్ ధర రూ.2785

నవాబ్‌పేట/నారాయణపేటటౌన్, నవంబర్ 30 : నవాబ్‌పేట మార్కెట్ యార్డులో ఆర్ఎన్ఆర్ సన్నరకం ధాన్యానికి శనివారం క్వింటాకు గరిష్ఠంగా రూ.2,785 ధర పలికినట్లు మార్కెట్ కార్యదర్శి రమేశ్‌కుమార్ తెలిపారు. కనిష్ఠంగా రూ.2,183 ధర లభించినట్లు తెలిపారు. మార్కెట్‌కు 10,643 బస్తాల ధాన్యం వచ్చిందని తెలిపారు. అలాగే దొడ్డురకం ధాన్యానికి రూ.2,228 ధర లభించినట్లు పేర్కొన్నారు. అదేవిధంగా నారాయణపేట వ్యవసాయ మార్కెట్‌లో శనివారం 192 క్వింటాళ్ల హంస రకం ధాన్యం విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.3,371, కనిష్ఠంగా రూ.1,803 ధర పలికింది. 7,704 క్వింటాళ్ల సోనాధాన్యం విక్రయానికి రాగా క్వింటా గరిష్ఠంగా రూ.2,802, రూ.1,681 ధర పలికినట్లు యార్డు సూపర్ వైజర్ లక్ష్మణ్ తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

HOUSE FOR SALE
★LUXURIOUS INDEPENDENT HOUSE FOR SALE AT YENUGONDA, G+1. 150 Sq.Yrds., Prime location, secure neighborhood, all the essential amenities located nearby. Price : 1 crore, **Contact: 9966698792, 9505506523.**
NT- MBNR

BUSINESS OFFER
★బియ్యం, ధాన్యం, పప్పు టన్నులు టన్నులు కొంటాం. మాది అతి పెద్ద రైస్ ఎక్స్‌పోర్ట్ బిజినెస్. ధాన్యం, రైస్ వ్యాపారస్తులు & ఆల్ ఫుడ్ ఐటమ్స్ అమ్మేవారు, రైస్ మిల్లర్లు, మీడియేటర్స్, ఈ బిజినెస్‌లో పెట్టుబడి పెట్టే పార్టనర్స్ డైరెక్ట్: 8008251356.
NT-339341-All

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

- పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థి సంఘాల డిమాండ్

మక్తల్‌లో జాతీయ రహదారిపై రాస్తారోకో చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

మక్తల్, నవంబర్ 30: రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో సమస్యలు పరిష్కరించి మధ్యాహ్న భోజనం, కలుషితాలకు కారకులైన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేస్తూ పీడీఎస్‌యూ చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైంది. శనివారం పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భాస్కర్ ఆధ్వర్యంలో మక్తల్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలన్నింటినీ బంద్ చేపట్టి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో మక్తల్ జాతీయ రహదారిపై భారీ ఎత్తున రాస్తా రోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు అనారోగ్యాలకు గురైన విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు పరిష్కరించి మధ్యాహ్న భోజనంలో కలుషితాలకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కలుషిత వైఖ ఆహారం పెట్టడంతో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడడం తోపాటు దవాఖానల చుట్టూ తిరగాల్సిన దుస్థితి తలెత్తిందన్నారు. ఈనెల 20 వ తేదీ నుంచి కంటిన్యూగా మక్తల్ నియోజకవర్గంలోని మాగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం కలుషితమడంతో విద్యార్థులు దవాఖానల్లో చికిత్స పొందుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వాపోయారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం వెంటనే స్పందించి విద్యాశాఖ మంత్రి నియమించి ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలలపై పర్యవేక్షణ చూసుకుంటూ ఎంఈవో, డీఈవో పోస్టులు ఖాళీగా మిగిలిపోయిన వాటిని వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ, వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు వెంకటేశ్, రమేశ్, శివ, భానుచందర్, అఖిల, సంగీత, అనూష, పౌర్ణమి, రమేశ్, తేజ, సురేశ్, రవి, మహేందర్, రమేశ్, నవీన్‌తోపాటు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

బాలానగర్‌లో..

బాలానగర్, నవంబర్ 30 : మండలంలో శనివారం విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా ముగిసింది. తెలంగాణ వ్యాప్తంగా విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతగా లేకపోవడంతో విద్యార్థులు అనారోగ్యాల బారిన పడుతున్న నేపథ్యంలో ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థల బంద్‌కు పిలుపునిచ్చింది. దీంతో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మూసివేసి బంద్ చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే ఫుడ్‌పాయిజన్

మహమ్మాదాబాద్, నవంబర్ 30 : రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంతోనే గురుకులలో ఫుడ్ పాయిజన్ జరుగుతుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మండలంలోని విద్యా సంస్థలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్యార్థులకు సన్నబియ్యంతో భోజనం వడ్డిస్తున్నామని చెప్పి పురుగులు అన్నం పెడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేలుకొని తక్షణమే గురుకుల, కేజీబీవీ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కృష్ణ, తిరుపతి, శ్రీశైలం పాల్గొన్నారు.

విద్య, భోజన వసతులు మెరుగుపర్చాలి

దామరగిద్ద, నవంబర్ 30 : పాఠశాలలో భోజన వసతి, విద్యా ప్రమాణాలు పెంచాలని పీడీఎస్‌యూ రామకృష్ణ ఆధ్వర్యంలో అన్ని పాఠశాలల విద్యార్థులు శనివారం అంబాభవాని చౌరస్తాలో రాస్తా రోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో మెరుగైన విద్య తోపాటు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వారం రోజుల్లో మూడు సార్లు మాగనూరు పాఠశాలలో ఫుడ్ పాయిజనింగ్ జరిగినా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏ మాత్రం స్పందించలేదన్నారు. అన్ని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ఉన్నత అధికారుల పర్యవేక్షణ చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో కానుకుర్తి, ఉడుమర్‌గిద్ద, క్యాతన్‌పల్లి, మొగల్‌మడ్క గ్రామాల విద్యార్థులు, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటేశ్, శ్రీహరి, బాలరాజు పాల్గొన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట టౌన్, నవంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శనివారం పీడీఎస్‌యూ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా వామపక్ష పార్టీల విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల తరగతులను బైకాట్ చేయించి బంద్ నిర్వహించారు. అనంతరం పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయికుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మాట్లాడుతూ కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అందించాలని చెబుతున్న ప్రభుత్వం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించడంలో విఫలమైందన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయినా ఇంతవరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదంటే ప్రభుత్వానికి విద్యా వ్యవస్థపై చిత్తశుద్ధి ఎంత ఉందో అర్థమవుతుందన్నారు. పలు మండలాలకు ఎంఈవో పోస్టులు ఖాళీగా ఉండడంతో ఇన్‌చార్జిలతో నడిపిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పీవైఎల్ జిల్లా ఉపాధ్యక్షుడు సలీం, ఆయా సంఘాల నాయకులు రాజు, సురేశ్, మహేశ్, అంజి, శ్రీకాంత్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో..

మాగనూరు, నవంబర్ 30: మాగనూరు, కృష్ణ మండలాల్లో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాల బంద్ కార్యక్రమం విజయవంతమైందని నారాయణపేట జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహ పేర్కొన్నారు. రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ ఘటనలపై ప్రభుత్వ వైఖరికి నిరసనగా శనివారం రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా మాగనూరు, కృష్ణ మండలాల వ్యాప్తంగా పాఠశాలల బంద్ నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటనలు జరుగుతున్నా.. ప్రభుత్వం స్పందించకుండా సరైన చర్యలు తీసుకోకుండా విద్యా వ్యవస్థను భ్రష్టు పట్టించే విధంగా వ్యవహరిస్తున్నదని ఆరోపించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడంతో రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ ఘటన జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు సూర్యప్రకాశ్, మహేశ్, రమేశ్ పాల్గొన్నారు.

తరగతుల బహిష్కరణ

ధన్వాడ, నవంబర్ 30 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత లేకపోవడంతో కొన్ని రోజులుగా విద్యార్థులకు ఫుడ్ ఫాయిజన్ అవుతుందడాన్ని నిరసిస్తూ శనివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ధన్వాడ మండల కేంద్రంలో తరగతుల బహిష్కరణ నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు మహేశ్, పరశురాం, సంతోష్ పాల్గొన్నారు.

మాగనూరులో ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

నారాయణపేట టౌన్ : ధర్నా చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు, విద్యార్థులు

దామరగిద్ద : రాస్తారోకో చేస్తున్న విద్యార్థులు

టీబీ నిర్ధారణ వైద్యశిబిరం

నవాబ్‌పేట, నవంబర్ 30 : మండలంలోని యన్మన్‌గండ్ల, చెన్నారెడ్డిపల్లి గ్రామాల్లో శనివారం వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో టీబీ నిర్ధారణ వైద్య శిబిరాలను నిర్వహించారు. 72 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి.. 16 మంది అనుమానితులకు పరీక్షలు చేపట్టి అనుమానితులకు మందులు అందజేశారు. కార్యక్రమంలో సిబ్బంది జయశ్రీ, విజయ, రాజు, బాలరాజు, భవానీసింగ్, శ్రీను, కెజియా, స్వాతి, మల్లేశ్ పాల్గొన్నారు.

పొరహక్కులపై అవగాహన

నారాయణపేటరూరల్, నవంబర్ 30 : పేట మండలంలోని పేరపల్ల గ్రామంలో శనివారం ఎస్సీ యోగేశ్‌గౌతం ఆదేశాల మేరకు పొరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పేట ఏఎస్సై అంజిలయ్య, ఆర్ఐ ప్రతాప్‌రెడ్డి హాజరై పొరహక్కులపై అవగాహన కల్పించారు. కులం పేరుతో దూషిస్తే వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకొంటామన్నారు. కుల మతాలతో సంబంధం లేకుండ అందరు కలిసి కట్టుగా ఉండాలన్నారు.

పెండింగ్ డబ్బులు చెల్లించాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 30 : రెండెళ్లుగా పెండింగ్‌లో ఉన్న లెప్రసీ సర్వే, 2024 పల్స్ పోలియో డబ్బులు నేటి వరకు ఇవ్వలేదని, వాటిని వెంటనే విడుదల చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకట్రామిరెడ్డి, బాలరాం డిమాండ్ చేశారు. శనివారం సీఐటీయూ కార్యాలయంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. గత సర్వేల డబ్బులు చెల్లించిన తర్వాతే డిసెంబర్ 2 నుంచి చేపట్టే లెప్రసీ సర్వేను ప్రారంభించాలన్నారు. ఆశలకు ఇచ్చే పారితోషికమే అరకొరగా ఉంటుందని, సర్వేలు అంటూ ఆశలతో వెట్టిచాకిరి చేయించడం తగదన్నారు. అనంతరం డీఎంహెచ్‌వో కార్యాలయ అధికారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షురాలు బాలమణి, నాయకులు రాధిక, సవేరా బేగం, సంగీత, రాణి, అనురాధ, శాంతి, నిర్మల పాల్గొన్నారు.

పెద్ద చెరువులో మత్స్యవేట

ధన్వాడ, నవంబర్ 30 : ధన్వాడ పెద్ద చెరువులో శనివారం మత్స్యకారులు చేపలు పట్టినట్లు మత్స్య సహకార సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నర్సింహులునాయుడు ముదిరాజు తెలిపారు. చిన్న, పెద్ద చేపలు మొత్తం 20 క్వింటళ్ల చేపలు పట్టినట్లు ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలు పెరిగి పెద్దవి కావడంజరిగిందని మత్స్యకారులు హర్షం వ్యక్తం చేశారు. చేపలను హైదరాబాద్ మార్కెట్‌కు తరలించినట్లు అధికారులు చెప్పారు.

ఘనంగా 10వ వార్షికోత్సవం

జడ్చర్ల, నవంబర్ 30 : మండలంలోని గంగాపూర్ గ్రామ సమీపంలోగల గీతాశ్రీ ఉన్నత పాఠశాల 10వ వార్షికోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా కేంబ్రిడ్జి సీబీఎస్‌సీ పాఠశాల ప్రిన్సిపాల్ రుక్మిణిరెడ్డి, ఐఈసీఈ చైర్మన్ ప్రశాంత్, ఐఐటీ హైదరాబాద్ కృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో గీతాశ్రీ పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరి, వాసవిట్రేడర్స్ నర్సింహులు తదితరులు ఉన్నారు.

కదిలిన యంత్రాంగం

పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీఈవో

మరికల్, నవంబర్ 30 : మండలంలోని జిన్నారం ప్రాథమిక పాఠశాలలో నెల రోజులుగా మధ్యాహ్న భోజనం నిలిచిపోయింది. ఈ విషయమై శుక్రవారం నమస్తే తెలంగాణ ప్రతికలో ప్రచురితమైన జిన్నారంలో నిలిచిన మధ్యాహ్న భోజనం వార్తకు స్పందించిన జిల్లా విద్యా శాఖ అధికారులు శనివారం జిన్నారం పాఠశాలను సందర్శించారు. డీఈవో గోవిందరాజులు, డీపీవో కృష్ణ, మధ్యాహ్న భోజన అధికారి యాదయ్యశెట్టి జిన్నారం చేరుకోని మధ్యాహ్న భోజన ఏజెన్సీతో మాట్లాడి విద్యార్థులకు భోజనాన్ని అందించారు. కార్యక్రమంలో ఎంఈవో మనోరంజనీ, హెచ్ఎం జ్యోతి, సీఆర్‌పీ శివకుమార్ పాల్గొన్నారు.

డీఈవో గోవిందరాజులుకు సన్మానం

డీఈవోను సన్మానిస్తున్న పీఆర్టీయూ నాయకులు

నారాయణపేటరూరల్, నవంబర్ 30 : పేట జిల్లా విద్యాశాఖాధికారిగా ఇటీవల బాధ్యతలు తీసుకొన్న గోవిందరాజులును పీఆర్టీయూటీఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో కార్యాలయంలో శనివారం జిల్లా అధ్యక్షుడు జనార్దన్‌రెడ్డి, గౌరవ అధ్యక్షుడు తిరుపతి, సంఘం బాధ్యులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం డీఈవో గోవిందరాజులు మాట్లాడుతూ ప్రభుత్వ బడులను సంరక్షించుకొనే బాధ్యత అందరు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ బడుల్లో చదువుకొనే పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయ్యాలన్నారు. అదేవిధంగా గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో డీఈవో సన్మానించారు. ఇటీవల మాగనూరు మధ్యాహ్న భోజనం ఘటనకు బాధ్యులను చేస్తూ జీహెచ్ఎం మురళీధర్‌రెడ్డి, ఇన్‌చార్జి హెచ్ఎం బాబురెడ్డిలపై విధించిన సస్పెన్షన్‌ను ఎత్తి వేయ్యాలని డీఈవోకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నర్సింహారెడ్డి, అధికారులు సాగర్, శ్రీనివాస్, నాగార్జునరెడ్డి, యాదయ్యశెట్టి, ఉపాధ్యాయ సంఘం నాయకులు రఘువీర్, జనార్దన్, సత్యనారాయణరెడ్డి, జహీరొద్దీన్, రమేశ్, నరేశ్‌రాములు, విశ్వనాథ్, బాలాజీ, నిజామొద్దీన్, ఆంజనేయులు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలి

నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న నాయకులు

నారాయణపేట, నవంబర్ 30 : ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ కార్మికులకు ఏడాదికి రూ.12వేల జీవన భృతిని వెంటనే ఇవ్వాలని ఏఐపీకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు సలీం, సీపీఐ ఎంఎల్ మాస్‌లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి కాశీనాథ్ డిమాండ్ చేశారు. శనివారం ఏఐపీకేఎంఎస్ ఆధ్వర్యంలో పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా నుంచి మున్సిపల్ పార్క్ వరకు ర్యాలీ నిర్వహించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యవసాయ పనుల్లో సగభాగ వైఖ కూలీలు 50శాతం పైగా ఉన్నారని, వీరు కేవలం కూలీ మీదనే ఆధారపడి బతుకుతున్నారన్నారు. 55శాతం మహిళా కూలీలు పనులు లేక తల్లిదండ్రులను, పిల్లలను వదిలేసి వలసలు పోతున్నారన్నారు. ఆరు గ్యారెంటీలో భాగంగా వ్యవసాయ కూలీలకు జీవనభృతి కింద ఏడాదికి రూ.12వేలు ఇస్తానని హామీ ఇచ్చిందని, ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్నా ఇంకా హామీ అమలు చేయడం లేదని ఎద్దేవా చేశారు. వ్యవసాయ కూలీలకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, జీవిత భీమాను అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా కోశాధికారి హాజిమ్ లల్లాగ్, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకట్రాములు, సహాయ కార్యదర్శి కనకరాయుడు పాల్గొన్నారు.

తాజా కూరగాయలతోనే వంటలు వండాలి

కృష్ణ కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపీడీవో

మాగనూరు/కృష్ణ, నవంబర్ 30: కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో తాజా కూరగాయలతో వంటలు వండాలని మాగనూర్ మండల స్పెషల్ ఆఫీసర్ ఈశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మాగనూరు, కృష్ణ మండలాల్లోని కేజీబీవీని కృష్ణ ఎంపీడీవో జానయ్యతో కలిసి శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాలల్లోని వంటగదిని శుభ్రంగా ఉంచాలని, పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉండేలా చూడాలని, వంటలకు తాజా కూరగాయలను వాడాలని సూచించారు. పాఠశాలలో స్టోరేజ్ చేసిన బియ్యాన్ని పరిశీలించి ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సుభ్రం చేస్తూ ఉండాలని ఎస్‌వోలకు సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కార్యక్రమంలో మాగనూరు ఎస్‌వో రాధిక, కృష్ణ ఎస్‌వో శాలిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటిన క్రీడాకారులు

నారాయణపేట, నవంబర్ 30 : అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా హైదరాబాద్‌లోని గచ్చిబౌలి స్టేడియంలో ఈనెల 27, 28వ తేదీల్లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి దివ్యాంగుల క్రీడా పోటీల్లో పేట జిల్లా దివ్యాంగ క్రీడాకారులు ప్రతిభ చాటారు. ఈపోటీల్లో జిల్లా నుంచి జోసెఫ్, మౌనిక, ఆశమ్మ, జ్యోతి, నాగమ్మ, ఆంజనేయులు, లక్ష్మి, శిరీషలు పాల్గొన్నారు. జోసెఫ్ షాట్‌పుట్ బాలుర ఆర్థోపెడిక్ జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో మొదటి బహుమతి సాధించారు. సీనియర్ అంధుల రన్నింగ్, షాట్‌పుట్ విభాగంలో నాగమ్మ ద్వితీయ బహుమతి, ఆర్థోపెడిక్ జూనియర్ విభాగం క్యారమ్స్‌లో శిరీషా ద్వితీయ బహుమతి సాధించింది. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ శైలజ బహుమతులు అందుకున్నారు.

రైతు భరోసాను రద్దు చేస్తే ప్రతిఘటిస్తాం

ధన్వాడ, నవంబర్ 30 : రైతుల సంక్షేమానికి